# Seventh Round of Foreign Office consultations between India and Chile( 14 September, 2021 )

September 14, 2021

## భారత్ మరియు చిలీ మధ్య 7వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (14 సెప్టెంబర్, 2021)

సెప్టెంబర్ 14, 2021

1. భారత్ మరియు చిలీ మధ్య 7వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (ఎఫ్ఓసీ) శాంటియాగోలో 2021 సెప్టెంబర్ 14న జరిగాయి. భారతీయ పక్షానికి సెక్రటరీ (తూర్పు) Ms. రివా గంగూలీ దాస్ నేతృత్వం వహించగా, చిలీ పక్షానికి చిలీ విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి Ms. కరోలినా వాల్దివివా టోరెస్ సారథ్యం వహించారు.

2. ఈ ఎఫ్ఓసీ సందర్భంగా, ఇరు పక్షాలు తమ వాణిజ్యం మరియు పెట్టుబడులు, రక్షణ, వ్యవసాయం, వైద్యం మరియు ఔషధాలు, ఇంధనం, అంతరిక్షం, అంటార్కిటికాలో సహకారం, విపత్తుల నిర్వహణ, సాంస్కృతిక మరియు దౌత్య అంశాలతో సహా మొత్తం ద్వైపాక్షిక సంబంధాలన్నింటినీ సమగ్రంగా సమీక్షించాయి.

3. కోవిడ్-19 పరిస్థితులు మరియు మహమ్మారి తదనంతర ఆర్థిక రికవరీలో వాణిజ్యం అలాగే పెట్టుబడుల భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికి గల అవకాశాలపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి.

4. భారత్-చిలీ సంబంధాలకు వాణిజ్యం అనేది అత్యంత ప్రధానమైన మూల స్తంభం అని ఇరు పక్షాలు అంగీకరించాయి అలాగే 2006లో సంతకాలు జరిగి, 2017లో పొడిగించబడిన ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాన్ని మరింత పొడిగించడం కోసం ప్రస్తుతం కొనసాగుతున్న సంప్రదింపుల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు.

5. ఐక్యరాజ్యసమితిలో సహకారంతో సహా పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నాయి అలాగే బహుళపక్ష వేదికల్లో ఒకరికొకరు సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు అంగీకరించారు.

6. ఈ చర్చలు స్నేహపూర్వక మరియు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. పటిష్ఠమైన దౌత్య యంత్రాంగాల ద్వారా ఆసక్తి కలిగిన రంగాల్లో చర్చల జోరును కొనసాగించేందుకు ఇరు పక్షాలు సమ్మతించాయి. తదుపరి విడత ఎఫ్ఓసీలను న్యూఢిల్లీలో జరిపేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.